క్లుప్తంగా

ప్రిన్సిపాల్‌గా రమణయ్య

కలకడ : కలకడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా యం.రమణయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ప్రిన్సిపాల్‌గా ఉన్న క్రిష్ణయ్య ఆర్‌ఐఓగా బాధ్యతలు చేపట్టి నాటి నుంచి ఖాళీగా ఉన్న ఆ స్థానంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా ఉన్న రమణయ్యకు పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసినట్లు తెలిపారు. అధ్యాపకులు ప్రిన్సిపాల్‌ను సన్మానించారు.

సింగిల్‌విండో చైర్మన్‌గా నక్కా చంద్రశేఖర్

గుర్రంకొండ : గుర్రంకొండ సింగిల్‌విండో చైర్మన్‌గా నక్కాచంద్రశేఖర్ నియమితులయ్యారు. అలాగే ఎల్లుట్ల పంచాయతీ శీలంవారిపల్లెకు చెందిన సింగంశెట్టి రెడ్డికుమార్, రామాపురం గ్రామానికి చెందిన నీళ్ల శ్రీనివాసులును డైరెక్టర్లుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈనేపథ్యంలో బుధవారం స్థానిక సింగిల్‌విండో కార్యాలయంలో సింగిల్‌విండో సీఈవో నవీన్ సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు.

సింగల్ విండో అధ్యక్షుడిగా శ్రీధర్‌రాయల్

వాల్మీకిపురం : వాల్మీకిపురం వ్యవసాయ సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా నిర్థాల శ్రీధర్‌రాయల్ బుధవారం స్థానిక బజారువీధిలోని ఆ సంఘం కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అని రకాల సేవలు అందిస్తామన్నారు. అనంతరం నూతన డైరెక్టర్లుగా నరసింహా రెడ్డి, చంద్రశేఖర్ నియమితులయ్యారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

పెద్దమండ్యం : మండలంలోని కలిచెర్ల మౌలక పహాడ్ వద్ద గురువారం ఉచిత మెగా మల్టీ స్పెషాలిటీ వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మౌలక పహాడ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు హజరత్ ఖాజా సయ్యద్‌షా ఆరీఫుల్లా హుసేనీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. శిబిరాన్ని ఎంపీ మిధున్‌రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిల చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉచిత వైద్య శిబిరాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా పింగళి జయంతి

వాల్మీకిపురం : మండలంలోని చింతపర్తి జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం పింగళి వెంకయ్య జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పింగళి వెంకయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి, జాతీయ పతాకాలను చేతపట్టుకుని ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు ప్రభుచరణ్ మాట్లాడుతూ 1921లో కాంగ్రెస్ కమిటీ సమావేశాలు విజయవాడలో జరిగాయని, అప్పట్లో త్రివర్ణపతాకాన్ని చిత్రించిన పింగళి దాన్ని గాంధీకి అందించారన్నారు. అప్పుడే అది జాతీయ పతాకంగా రూపుదాల్చిందన్నరు. హెచ్‌ఎం రెడ్డెప్ప రెడ్డి, ఉపాధ్యాయులు సువర్ణాదేవి, మహబూబ్‌జాన్, అరుణ, లలిత, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంటు పాల్గొన్నారు.

సచివాలయంలో సత్వర సేవలు అందాలి

– జేసీ ఫర్మాన్‌అహమ్మద్‌ఖాన్

కలకడ : జిల్లాలోని ప్రతి సచివాలయంలో సత్వర సేవలు అందించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్‌అహమ్మద్‌ఖాన్ ఆదేశించారు. బుధవారం మండలంలోని కదిరాయచెర్వు, ఎనుగొండపాళ్యెం సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లాలో చెరువులు, కాలువలు, కుంటల ఆక్రమణకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ సిబ్బందిపై ఉందని గుర్తు చేశారు. భూ సమస్యల పరిష్కారంకోసమే జగనన్న భూ రక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టినట్లు తెలిపారు. సచివాలయంలో మంజూరు చేసిన ధ్రువపత్రాల వివరాలు, పెండింగ్‌లో ఉన్న ఫైల్స్ వివరాలపై వివరణ కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రదీప్, ఎంపీడీఓ పరమేశ్వర్‌రెడ్డి, ఎంఈఓ మునీంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు సహకరించాలి

మదనపల్లె సిటీ : నేరాల నియంత్రణకు లాడ్జి యజమానులు సహకరించాలని డీఎస్పీ కేశప్ప అన్నారు. బుధవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో లాడ్జి యజమానులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎవరైనా అనుమానిత వ్యక్తులు లాడ్జిలలో బసచేసినప్పుడు వెంటనే గోప్యంగా తమకు సమాచారం అందించాలన్నారు. లాడ్జిల లో జూదం, ఆన్‌లైన్ బెట్టింగ్, మద్యం సేవించడం వంటి చట్ట వ్యతిరేక అక్రమ కార్యకలాపాలను నిరోధించడానికి యజమానులు సహరించాలన్నారు. లాడ్జిలలో సీసీ కెమరాలను తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో లాడ్జిల యజమానులు శశి, నాగభూషణరెడ్డి, సుధాకర్‌రెడ్డి, భాస్కర, రాజా తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు పిల్లలకు అమృతంతో సమానం

నిమ్మనపల్లె : తల్లిపాలు పిల్లలకు అమృతంతో సమానమని మెడికల్ ఆఫీసర్ డాక్టర్.బి.రమేష్ బాబు, గైనకాలజిస్ట్ దీక్షితరాణి అన్నారు. బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బిడ్డ పుట్టిన వెంటనే తప్పనిసరిగా బిడ్డకు ముర్రుపాలు పట్టించాలన్నారు. ల్లిపాలతో బిడ్డకు వ్యాధినిరోధకశక్తి పెరగడంతో పాటు పోషకవిలువలు సమపాళ్లలో ఉంటాయన్నారు. సీహెచ్‌ఓ మల్లిక, ఎంపీహెచ్‌ఓ రామచంద్ర, ఏఎన్‌ఎంలు గాయత్రి, దేవకుమారి, వైద్య ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

టేక్ హోం రేషన్ పంపిణీని ప్రారంభించిన ఎమ్మెల్యే నవాజ్‌బాషా



వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్స్‌ను మహిళలకు అందిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా, ఆర్డీఓ మురళి

మదనపల్లె : అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడంతో పాటు గర్భిణులు, బాలింతలు, పిల్లలకు బలవర్థకమైన పోషకాహారాన్ని అందించడమే లక్ష్యంగా సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. బుధవారం పట్టణంలోని ఇందిరానగర్ అంగన్‌వాడీ సెంటర్‌లో వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకంలో భాగంగా బాలింతలు, గర్భిణులకు టేక్ హోం రేషన్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ఆర్డీఓ ఎం.ఎస్.మురళి, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, కమిషనర్ కే.ప్రమీల, తహసీల్దార్ మహబూబ్‌చాంద్, ఎస్‌ఐ శోభారాణి, డాక్టర్.సల్మాన్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గర్భిణుల్లో రక్తహీనత, చిన్నారుల్లో పౌష్టికాహారలోపాన్ని నివారించేందుకు ప్రభుత్వం అనేక చర్యలను చేపట్టిందన్నారు. మహిళా, శిశుసంక్షేమశాఖపై సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తరచూ సమీక్షా సమావేశం నిర్వహించడమే కాకుండా అంగన్‌వాడీల పనితీరుపై, అర్హులకు అందుతున్న పోషకాహారంపై అధికారులతో చర్చిస్తున్నారన్నారు. ఆర్డీఓ ఎం.ఎస్.మురళి మాట్లాడుతూ వైఎస్సార్ సంపూర్ణ పోషకాహార టీహెచ్‌ఆర్ కిట్‌లో ప్రభుత్వం అందిస్తున్న మూడు కిలోల బియ్యం, 25కోడిగుడ్లు, ఐదులీటర్ల పాలు, కిలో కందిపప్పు, అరలీటరు పామోలిన్, రెండుకిలోల రాగి పిండి, పావుకిలో డేట్స్, కిలో అటుకులు, పావుకిలో బెల్లం లబ్ధిదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఏ ఉద్దేశంతో పథకాన్ని ప్రారంభించిందో, దాని లక్ష్యం నెరవేరేందుకు మహిళలు సహకరించాలన్నారు. అనంతరం గర్భిణుల సీమంతం కార్యక్రమంలో పాల్గొని మహిళలను ఆశీర్వదించారు. కార్యక్రమంలో సీడీపీఓ సుజాత , కౌన్సిలర్లు వసీం, షేక్‌కరీముల్లా, రేణుక, మేస్త్రీశ్రీనివాసులు, ఆర్.వి.శివారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు గుండ్లూరుషఫీ, ఎల్ఐసీ.సుధాకర్, జాన్‌బాబు, రవి, జేసీఎస్ టౌన్ ఇన్‌చార్జ్ మునిశేఖర్ పాల్గొన్నారు.

మండలంలోని పోతబోలు పంచాయతీలో జరిగిన వైఎస్సార్ సంపూర్ణపోషకాహార పథకం పంపిణీలో సర్పంచ్ ఈశ్వరయ్య, మండల జేసీఎస్ ఇన్‌చార్జ్ కే.నాగరాజ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు.

వాల్మీకిపురంలో..

వాల్మీకిపురం : వైఎస్సార్ సంపూర్ణ పోషణ ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యమం మరింత మెరుగుగా ఉంటుందని సీడీపీఓ భారతి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ భవనంలో పౌష్టికాహార కిట్‌ను అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగులమ్మ, ఉపసర్పంచ్ కేశవ రెడ్డి, నాయకులు చింతల ఆనంద రెడ్డి, నీళ్లభాస్కర్, శ్రీధర్ రాయల్, మహబూబ్‌బాషా, రాయుడు, ఆనంద, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రోహిణి కుమారి, తదితరులు పాల్గొన్నారు.

తల్లీ బిడ్డల ఆరోగ్యమే లక్ష్యం

పెద్దతిప్పసముద్రం : తల్లీ బిడ్డల ఆరోగ్యం, వారి సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కోఆప్షన్ సభ్యుడు ఖాదర్‌వలి, ఎంపీటీసీ ప్యారీజాన్, సయ్యద్ బాషా అన్నారు. బుధవారం మద్దయ్యగారిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందజేశారు. సీడీపీవో భాగ్యమ్మ, సూపర్‌వైజర్లు హిజాద్‌ప్యారీ, నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

బి.కొత్తకోట : బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం అందించి వారి ఆరోగపపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తహసీల్దార్ రఫీక్‌అహ్మద్ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పౌష్టికార కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీడీఓ శంకరయ్య మాట్లాడుతూ ఐసీడీఎస్ ద్వారా నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల పటిష్టం, పిల్లలకు నాణ్యమైన పాఠశాల స్థాయి విద్య అందించడం, పౌష్టికారం అందించి ఎదుగుదలకు చేస్తున్న కృషిని, పథకాలను వివరించారు. అనంతరం గర్భవతులకు సీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీఓ భాగ్యమ్మ , ఎంపీపీ లక్ష్మీనరసమ్మ, జెడ్పీటీసీ రామచంద్ర, సూపర్‌వైజర్లు హిజాద్ ప్యారీ, గౌరీ, అంగన్‌వాడీ వర్కర్లు కే.నాగవేణి, జి.శ్రీదేవి, శ్యామల, రమాదేవి, అనసూయ, గీత, వెంకటలక్ష్మి, జయశ్రీ, అరుణ పాల్గొన్నారు.

కలకడలో..

కలకడ : వైఎస్సార్ సంపూర్ణ పోషణను గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ శ్రీదేవి, సింగల్‌విండో అధ్యక్షుడు కమలాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గర్భిణులు, అంగన్‌వాడీ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తల్లి, బిడ్డల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి 10రకాల పౌష్టిక ఆహార పదార్థాలను అందజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రదీప్, ఎంపీడీఓ పరమేశ్వర్‌రెడ్డి, షావత్‌అల్లీఖాన్, సీడీపీఓ రాజమ్మ, ఎంఈఓ-2రామచంద్రారెడ్డి, సూపర్‌వైజర్లు యశోధరాణి, శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ పోషణ సద్వినియోగం చేసుకోవాలి

కేవీపల్లె : వైఎస్సార్ సంపూర్ణ పోషణ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీటీసీ సభ్యుడు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గ్యారంపల్లె పంచాయతీ రెడ్డివారిపల్లె కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలకు మంచి పోషకాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ గాయత్రి, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

కలికిరిలో..

కలికిరి : ప్రభుత్వం సరఫరా చేస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్‌లను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ గంగయ్య, డీపీఎం డాక్టర్ లోకవర్ధన్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, సర్పంచ్ ప్రతాప్ రెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వైఎస్సార్ సంపూర్ణ పోషన్ కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బాలింతులు, గర్భవుతులు, ఆరోగ్యకర శిశువుల జననానికి పోషక విలువలు కలిగిన ఆహారం ఎంతో ముఖ్యమన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు అరుంధతి, సర్తాజ్, ఉప సర్పంచ్ నూరిన్నీషా, హెచ్ఈ మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే పౌష్టిక ఆహారం

కురబలకోట : సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం బాలింతలు, గర్భిణులకు ఇంటి వద్దకే వైఎస్సార్ సంపూర్ణ పోషక పథకం కింద విటమిన్లు కల్గిన ఆహారాన్ని అందజేయడం వరమని కురబలకోట జెడ్పీటీసీ బైసాని జ్యోతి, ఎంపీపీ బి. దస్తగిరి, తహసీల్దారు ఎం. భీమేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ మీటింగ్ హాల్‌లో పౌష్టిక ఆహార కిట్లను లబ్ధిదారులకు అందజేశారు. వారు మాట్లాడుతూ తల్లి బిడ్డల ఆరోగ్యానికి, ఎదుగుదలకు పోషణ కిట్లు ఎంతో ఉపయోగకరమన్నారు. అక్కచెల్లెమ్మలకు ఎంతో ముందు చూపుతో అందజేస్తున్న ఈ పథకం గురించి అందరూ తెలుసుకోవాలని కోరారు. అంగళ్లు, నందిరెడ్డిగారిపల్లెల్లో కూడా ఈ కార్యక్రమం నిర్వహించారు. సింగ్ విండో చైర్‌పర్సన్ అరుణమ్మ, అంగళ్లు సర్పంచ్ పోరెడ్డి విశ్వారెడ్డి, సర్పంచ్ సుక్కా సుజాత, అమరనాధరెడ్డి, సాహిదా, ఎంపీడీఓ దిలీప్‌కుమార్, సఫియా తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యం కోసం..

పెద్దమండ్యం : గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణమైన ఆరోగ్యాన్ని పొందుతారని ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమంలో భాగంగా బుధవారం టేక్ హోం రేషన్ (ఇంటికే రేషన్ సరుకులు) పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రారంభించారు. గర్భిణులు, బాలింతలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అనంతరం సీమంతాలు నిర్వహించి, ఆరునెలల చిన్నారులకు అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాము, ఎంపీడీఓ శ్రీధర్‌రావు, సర్పంచ్‌లు బాషా, విశ్వనాథ, విశ్వనాథరెడ్డి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు కళావతి, నాహిరాబేగం, నాగలక్ష్మీ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తంబళ్లపల్లెలో..

తంబళ్లపల్లె : వైఎస్సార్ సంపూర్ణ పోషణతోనే గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతోందని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి తెలిపారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ లబ్ధిదారుల ఇంటి వద్దకే పౌష్టికాహార కిట్లను అందజేస్తారన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సురేంద్రనాథ్, ఎంఈవో త్యాగరాజు, ఏపీఎం గంగాధర్, ఎంపీహెచ్ఈవో రమణ, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ చాడేశ్వర్, రెడ్డిమల్‌రెడ్డి, జమాల్‌బాషా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే సంపూర్ణ పోషణ కిట్లు

రామసముద్రం : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం కింద గర్భిణులకు పోషక పదార్థాల కిట్లను ఎంపీపీ కుసుమకుమారి, సీడీపీవో సుజాత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పోషక ఆహారాన్ని ఇది వరకు అంగన్‌వాడీలో అందించే వారన్నారు. ఈ పోషక పదార్థాలను సక్రమంగా వినియోగించుకుంటే తల్లులే కాకుండా పుట్టబోయే పిల్లలు కూడ ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ హేమలత, తహసీల్దార్ దైవరాజన్, వైద్యాధికారిని డాక్టర్ లీలా, సూపర్ వైజర్ చంద్రకాంత, కోఆప్షన్ మెంబర్ షంషీర్, బషీర్, మాజీ ఎంపీటీసీ రాజన్న, శ్రీనివాసులు, కొండప్ప, తిమ్మరాజు, కృష్ణప్ప పాల్గొన్నారు.

ఇంటి వద్దకే పోషకాహారం

ములకలచెరువు : ఐసీడీఎస్ ద్వారా బాలింతలు, గర్భిణులకు ఇంటివద్దకే పోషకాహార కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఎంపీపీ సాయిలీలా, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ అశ్విని, సూపర్‌వేజర్ మంజులా ప్రారంభించారు. స్థానిక ఇందిరానగర్ అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో వీరు పాల్గొన్నారు. 3 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, 500 గ్రాముల నూనే, 25 కోడిగుడ్లు, ఐదు లీటర్ల పాలు, 2 కేజీల రాగిపిండి, కేజీ అటుకులు , ఖర్జూరం, బెల్లం సరుకులు ఇంటి వద్దకే పంపిణీ చేస్తారని సూపర్ వేజర్ తెలిపారు.



కలకడ : గర్భిణులకు పౌష్టికాహార కిట్లను అందజేస్తున్న ఎంపీపీ శ్రీదేవి



కలికిరి : పోషణ కిట్‌లు అందచేస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు తదితరులు



తంబళ్లపల్లె: వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేస్తున్న నాయకులు

విజయా డెయిరీ పాపం బాబుదే

- లోకేష్ ఎక్కడ పోటీ చేసినా డిపాజిట్లు కూడా దక్కవ్
- బాబు పాలనలోనే దళారీ వ్యవస్థ
- ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

పెద్దతిప్పసముద్రం : దేశంలోనే అత్యధిక లాభాల్లో నడుస్తున్న విజయా డెయిరీని చంద్రబాబు తన స్వలాభం కోసం మూసేసి పాపం మూటగట్టుకున్నారని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆరోపించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన బుధవారం మండలంలోని దేవప్పకోట పంచాయతీలో పర్యటించారు. అనంతరం దొరిగుండ్లవారిపల్లిలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. తండ్రి కొడుకులూ ఏ నియోజకవర్గంలోనైనా సరే తనపై పోటీకి సిద్ధమా అని ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి చంద్రబాబు, లోకేష్‌లకు సవాల్ విసిరారు. రాబోవు ఎన్నికల్లో లోకేష్ ఎక్కడ పోటీ చేసినా డిపాజిట్లు కూడా దక్కవని ఎద్దేవా చేశారు. బాబు పాలనలో దళారీ వ్యవస్థ కొనసాగిందన్నారు. సీఎం వైఎస్ జగన్ హయాంలో అవినీతిరహిత పాలన నడుస్తోందని ధీమా వ్యక్తం చేశారు. గత టీడీపీ పాలకులు అర్ధాంతరంగా నిలిపివేసిన పనులు, శిలా ఫలకాలకే పరిమితం చేసి చేతులు దులుపుకున్నా ఆ పనులను వైఎస్సార్‌సీపీ పాలనలో పూర్తి చేశామన్నారు. మహిళా సంఘాలను సైతం నిర్వీర్యం చేసిన ఘనత బాబుకే దక్కిందన్నారు. మదనపల్లి సమీపంలో రూ.వెయ్యి కోట్లతో మెడికల్ కాలేజీ ఏర్పాటు అవుతోందన్నారు. వైఎస్ జగన్‌కు వచ్చే అభివృద్ధి ఆలోచనలు నీకెందుకు రావు అని బాబును సూటిగా ప్రశ్నించారు. కుప్పం అభివృద్ధిని గాలికొదిలేసిన బాబు నిత్యం సచివాలయ, వలంటీర్ వ్యవస్థపై ఆరోపణలు చేస్తూ జగన్ పాలనను తప్పు పట్టడం చూస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. నాయకులు, అధికారులు మహమూద్, కొండా సిద్దార్థ, సుబ్బరాం, డ్రిప్ రమణ, ఖాదర్‌వలి, కుమార్‌రెడ్డి, పట్టెరిక శోభా, దొరిగుండ్ల శంకర, సురేంద్ర యాదవ్, రియాసత్ అలీఖాన్, సయ్యద్‌బాషా, అనిత, గిరిధర్‌రెడ్డి, విద్యాసాగర్, హరి, ఉత్తన్న, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ కుటుంబానికి ఎమ్మెల్యే చేయూత

పట్టెంవాండ్లపల్లి సచివాలయ పరిధిలో వలంటీర్‌గా పని చేస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆంజినేయులు కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక భరోసా ఇచ్చారు. వలంటీర్ కుమారుడి బాగోగులు, చదువు కోసం కుటుంబ సభ్యుల పేరిట రూ.2 లక్షల ఫిక్సెడ్ డిపాజిట్ చేస్తున్నట్లు ప్రకటించారు.

వైఎస్సార్‌సీపీ పాలనపై టీడీపీ సర్పంచ్ భర్త ప్రశంసల వర్షం

ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి బుధవారం మండలంలోని దేవప్పకోట పంచాయతీ దొరిగుండ్లవారిపల్లిలో మహిళా సంఘాల సభ్యులతో సమీక్షించారు. అధికారికంగా జరిగిన ఈ బహిరంగ సభకు ఆ గ్రామ సర్పంచ్ అనిత, ఆమె భర్త సురేష్‌తో పాటు మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలనుద్దేశించి సర్పంచ్ భర్త సురేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయన్నారు. సచివాలయ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థ విధానాన్ని కొనియాడారు.

ప్రతి ఇంటా సంక్షేమ కాంతులు

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు : ప్రతి ఇంటా సంక్షేమ కాంతులను సీఎం వైఎస్ జగనమోహన్‌రెడ్డి నింపారని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎమ్మెల్యే మండలంలోని బోడుమల్లువారిపల్లె పంచాయతీ వినాయకనగర్, ఏటీ నగర్, మేకలవానికాలువ, దుర్గానగర్, కోటిగారిపల్లె, గాండ్లపల్లె, గాండ్లపల్లె హరిజనవాడలో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్ల రాష్ట్ర ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు, ఆర్థికంగా చేకూరిన లబ్ధి చదివి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సారధ్యంలో నాలుగేళ్ల పాలన దిగ్విజయంగా జరిగినట్లు తెలిపారు. ప్రభుత్వానికి ఎంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఇచ్చిన హామీలే కాకుండా ఎన్నో కొత్త పథకాలు అమలు చేసినట్లు చెప్పారు. ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసిన ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. విద్యుత్ లైన్ల సమస్యలు, రోడ్లు, మురుగునీటి కాలువల సమస్యలు పరిష్కరించాలని స్థానికులు ఎమ్మెల్యేకి విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే మౌలిక సదుపాయాలు తక్షణం కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి, జి.వి. రాకేష్‌రెడ్డి, జెడ్పీటీసీ రత్నశేఖర్‌రెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ యల్లయ్య, సర్పంచ్‌లు బి.సి. జయలక్ష్మీదేవి, దండు జగన్‌మోహన్‌రెడ్డి, హబీబ్‌బాషా, వైస్ ఎంపీపీలు చలపతి, హరిత, జ్ఞానశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రవీంద్రరెడ్డి, బి.సి. అమరనాథరెడ్డి, నాయకులు ఆనంద్, ఉదయ్‌కుమార్, తిరుమలరెడ్డి, పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు



చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డీపీవో ధనలక్ష్మి

కేవీపల్లె : గ్రామ సచివాలయ సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని డీపీఓ, ఇన్‌చార్జి ఐసీడీఎస్ పీడీ ధనలక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని తిమ్మాపురం గ్రామ సచివాలయాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆగస్టు 15 నుంచి నగదు రహిత లావాదేవీలతో ఇంటి పన్నులు వసూళ్ళు చేయాలని ఆదేశించారు. గ్రామ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని, విధిగా యూనిఫాం ధరించాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సేవలు అందించాలని సూచించారు. రికార్డుల నిర్వహణ పారదర్శకంగా ఉండాలన్నారు. అనంతరం తిమ్మాపురం అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రంలోని రికార్డులు పరిశీలించారు. ప్రీ స్కూల్ యాక్టివిటీస్, వైఎస్సార్ సంపూర్ణ పోషణ గురించి ఆరా తీశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉపేంద్రరెడ్డి, ఐసీడీసీ సీడీపీవో రాజమ్మ, సూపర్‌వైజర్ శాంత, ఇన్‌చార్జి ఈవోపీఆర్‌డీ సిగ్బతుల్లా, వైస్ ఎంపీపీ హరిబాబు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వం కళాశాలకు న్యాక్ గుర్తింపు

కురబలకోట : మదనపల్లె సమీపంలోని అంగళ్లు మార్గంలోని విశ్వం ఇంజినీరింగ్ కళాశాలకు న్యాక్-ఏ (నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రి డిటేషన్ కౌన్సిల్) గ్రేడ్ గుర్తింపు లభించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం కళాశాల చైర్మన్ ఎం. ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రమణారెడ్డి మాట్లాడుతూ ఇటీవల న్యాక్ నిపుణుల బృందం రెండు రోజుల పాటు కళాశాలలో విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు, సౌకర్యాలపై క్షుణ్ణంగా అధ్యయనం (మదింపు) చేసిందన్నారు. ఉన్నత విద్యా ప్రమాణాలతో కళాశాలను నిర్వహిస్తుండడంతో సంతృప్తి చెందిన న్యాక్ బృందం కళాశాలకు న్యాక్ ఏ గ్రేడ్ గుర్తింపు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు.

చదువుకున్న కాలేజీలోనే అధ్యాపకుడిగా..

మదనపల్లె సిటీ : చదువుకునే కాలేజీలోనే అధ్యాపకుడిగా చేరాడు తంబళ్లపల్లె మండలం గొల్లపల్లివారిపల్లెకి చెందిన జి.చిన్నారెడ్డి. ఆయన మదనపల్లె బీటీ కాలేజీలో ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేశాడు. పీజీ అనంతపురం ఎస్‌కె యూనివర్సిటీలో పూర్తి చేశారు. తరువాత పలు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యాడు. అయితే అధ్యాపక వృత్తిపై మక్కువతో కాలేజీ సర్వీస్ కమిషన్ నిర్వహించిన డిగ్రీ అధ్యాపకుల నోటిఫికేషన్‌లో పరీక్ష రాశాడు. మొదటి ప్రయత్నంలో డిగ్రీ కాలేజీ కెమిస్ట్రీ అధ్యాపకునిగా పలమనేరుగా చేరారు. అధ్యాపకుల బదిలీల్లో మదనపల్లె ప్రభుత్వ బీటీ కాలేజీకి బదిలీకి మంగళవారం బదిలీ చేస్తూ ఉత్తర్వులు అందాయి. దీంతో చదివిన కాలేజీలో అధ్యాపకుడుగా చిన్నారెడ్డి చేరారు.

పేదల పక్షపాతి జగనన్న

ఎమ్మెల్యే నవాజ్‌బాషా

నిమ్మనపల్లె : అనుక్షణం పేదల కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి జగనన్న వెంటే జనం ఉంటారని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. బుధవారం సాయంత్రం వెంగంవారిపల్లెలోని జంగంవారిపల్లె, కత్తిరివారిపల్లె, గొల్లపల్లె గ్రామాల్లో సర్పంచ్ శ్రీదేవి, వైఎస్సార్ సీపీ నాయకులు నవీన్ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా, ఎంపీపీ నరసింహులు, సింగిల్‌విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, మండల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ రమణారెడ్డితో కలిసి ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులను కలిశారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను, పొందిన సాయాన్ని లబ్ధిదారులకు వివరించారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు గ్రామాల్లో అవసరమైన సిమెంట్‌రోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణం , మంచినీటికొళాయిల ఏర్పాటు, పింఛన్లు, రేషన్‌కార్డుల మంజూరు, రెవెన్యూ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజల కోసం పనిచేస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మద్దతు పలికి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శేషగిరిరావు, సర్పంచులు సుబ్రహ్మణ్యం, చంద్రాయుడు, కోఆప్షన్ సభ్యులు మహమ్మద్‌రఫీ, వైఎస్సార్ సీపీ నాయకులు నరేందరరెడ్డి, శ్రీనివాసులుశెట్టి, శివశంకరరెడ్డి, ఎర్రమల్లయ్య, కదిరప్ప, దూకుడువెంకటరమణ, మహేష్, ఎస్‌ఐ రామకృష్ణ, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

లాడ్జి, హోటల్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

మదనపల్లె : మదనపల్లె లాడ్జి, హోటల్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఏర్పాటుకు సంబంధించి గౌరవ అధ్యక్షులు మార్వారి శశిధర్‌రావు సమక్షంలో బుధవారం స్థానిక శ్రీకృష్ణ కల్యాణ మండపంలో ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో విజయలాడ్జ్ జి.భాస్కర్ అధ్యక్షుడిగా, వీఎస్ఆర్ గ్రూప్స్ వి.సుధాకర్‌రెడ్డి సెక్రటరీగా, ట్రెజరర్‌గా రాజ్‌భవన్‌రాజా, ఉపాధ్యక్షులుగా ఆర్.ప్రసన్నకుమార్, జే.నారాయణ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా టి.శ్రీనివాసులు, గౌరవ సలహాదారులుగా కే.నాగభూషణరెడ్డి, ఎం.శ్రీనివాసులు ఎన్నికయ్యారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. అసోసియేషన్ బలోపేతానికి కృషిచేస్తూ, సమస్యల పరిష్కారానికి తమవంతు తోడ్పాటును అందిస్తామన్నారు

ఉచిత కంటి వైద్య పరీక్షలు

వాల్మీకిపురం : షిరిడిసాయి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య పరీక్షలకు విశేష స్పందన లభించింది. తిరుపతి అరవింద్ కంటి ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన శిబిరంలో 128 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. వీరిలో 38మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేసినట్లు డాక్టర్ లహరి తెలిపారు

'మాజీ మున్సిపల్ చైర్మన్ ఇబ్బందులు పెడుతున్నాడు'

మదనపల్లె : తమ స్వాధీనానుభవంలోని ఆస్తికి సంబంధించి హక్కు అనుభవానికి మాజీ మున్సిపల్ చైర్మన్ ముజీబ్‌హుస్సేన్, అనుచరులు ఇబ్బందులు పెడుతున్నారని రామకృష్ణవీధికి చెందిన మహబూబ్‌బాషా ఆరోపించారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కమ్మపల్లె రెవెన్యూ గ్రామానికి సంబంధించి 16వవార్డు మైకావీధిలో తనకు 16.6.2008 ద్వారా సంక్రమించిన ఆస్తి ఖాళీస్థలం రూపంలో ఉందన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ జి.ముజీబ్‌హుస్సేన్, అతడి అనుచరులు తమ ఆస్తికి పడమర దిక్కున ఉన్నటువంటి స్థలం వదిలిపెట్టాలని బెదిరిస్తున్నారన్నారు.